

ఏపీ-ఆస్ట్రేలియా మధ్య కుదిరిన 4 ఒప్పందాల డీటెయిల్స్ ఇవిగో!

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



భారత సంతతి సైనికురాలికి అమెరికాలో ఘన నివాళి

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 155 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 03-08-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## బోనాలను గతంలో పట్టించుకోలేదు



- కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా: కేటీఆర్
- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా - మిగతా 2 లో

## లష్కర్ బోనాలు ప్రారంభం



- ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- ప్రభుత్వం తరపున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం
- భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్
- బోనాల జాతర సందర్భంగా 4వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ - మిగతా 2 లో

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి

- మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరపున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క
- అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర



2లో

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం యువతకు ప్రధాని మోదీ పిలుపు

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని స్పష్టీకరణ
- దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని



2లో

దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్

## కోర్టు తీర్పుతో ఎదురుదెబ్బ

### కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ రాజీనామా



- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ ఎం.కె.ప్రాణేష్ రాజీనామా
- 2021 ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు
- రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి శాంతేగౌడ విజయం
- నామినేటెడ్ సభ్యుల ఓట్లపై వివాదంతో మారిన ఫలితం
- పరిషత్ వైస్-చైర్మన్ పదవికి కూడా ప్రాణేష్ రాజీనామా


కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులో చుక్కెదురు - మిగతా 2 లో

## కొలీజియంలో మళ్లీ అపారదర్శకత

- అనర్హుల నియామకాలకు దారితీస్తుంది: జస్టిస్ భుయాన్ హెచ్చరిక
- జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కొలీజియం తీరును ప్రశ్నించిన జస్టిస్ ఉజ్జల్ భుయాన్
- సిఫార్సులకు కారణాలు చెప్పకపోవడం పారదర్శకతకు విఘాతమని వ్యాఖ్య
- దీనివల్ల సమర్థులైన న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన
- రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసేవారు వ్యవస్థలోకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిక

న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేసే కొలీజియం వ్యవస్థలో మళ్లీ అపారదర్శకత పెరుగుతోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాలకు సంబంధించిన సిఫార్సుల్లో సరైన కారణాలను వెల్లడించకపోవడం.. ప్రతిభావంతులైన న్యాయమూర్తులకు అన్యాయం చేయడమే కాకుండా, అనర్హులు, రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు వ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం న్యూఢిల్లీలో 'విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ'కి చెందిన జల్ది (జీూాణ×) కార్యక్రమం ఆధ్వర్యంలో రూపొందించిన - మిగతా 2 లో

## ఇంటింటికీ టీడీపీ: ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు



- ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనమన్న లోకేశ్
- ఏపీలో ఇంటింటికీ టీడీపీ
- 7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు
- ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు
- టెలీకాన్ఫరెన్స్ ద్వారా పురోగతిని సమీక్షించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- టెక్నాలజీతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల - మిగతా 2 లో

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?



- రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరిందని జగన్ విమర్శ
- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారని ఆగ్రహం
- సీదిరి అప్పలరాజు, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజం
- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుడానికే దాడులు, అరెస్టులని విమర్శ
- ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసిన జగన్


రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష - మిగతా 2 లో

# అదనపు పన్నుల వాటా కేటాయింపు కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు

వేగవంతమవుతాయని వెల్లడి

- కేంద్ర సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు



2లో

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా

## యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

- ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్లు ప్రకటించిన ట్రంప్
- ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు
- హర్మూజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు
- ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి
- అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక



ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్లు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి - మిగతా 2 లో

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం.. రెస్టారెంట్‌లో తెగబడిన దుండగుడు

- అమెరికాలోని ఇదాహోలో ఘటన
- దుండగుడి కాల్పుల్లో ముగ్గురి మృతి
- మరో ఇద్దరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- నిందితుడు కూడా మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి



అమెరికాలో మరోసారి తుపాకి గర్జించింది. వాయవ్య రాష్ట్రమైన ఇదాహోలో శనివారం జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ట్విన్ ఫాల్స్ నగరంలోని ప్రముఖ 'ఇన్-ఎన్-అవుట్' - మిగతా 2 లో

## అదనపు పన్నుల వాటా కేటాయింపు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

మొదటి పేజీ తరువాయి – సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## బోనాలను గతంలో పట్టించుకోలేదు

మొదటి పేజీ తరువాయి – జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి – తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్‌ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.ం

## యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

మొదటి పేజీ తరువాయి – మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

## కోర్టు తీర్పుతో ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి – వైస్-ఛైర్మన్ ఎం.కె.ప్రాణేష్ తన ఎమ్మెల్సీ పదవికి, వైస్-ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. 2021లో జరిగిన ఎన్నికను కర్ణాటక హైకోర్టు రద్దు చేయడంతో పాటు, సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. 2021లో చిక్కమగళూరు స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ప్రాణేష్ కేవలం 6 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి శాంతేగౌడపై గెలిచినట్లు ప్రకటించారు. అయితే, స్థానిక సంస్థల్లోని నామినేటెడ్ సభ్యులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేదని, వారి ఓట్లను పరిగణనలోకి తీసుకోవడం చెల్లదని గాయత్రి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, గాయత్రి వాదనతో ఏకీభవించింది. నామినేటెడ్ సభ్యులు వేసిన 12 ఓట్లను మినహాయించి, మిగిలిన ఓట్లను తిరిగి లెక్కించాలని ఆదేశించింది. రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రికి 1,183 ఓట్లు, ప్రాణేష్‌కు 1,174 ఓట్లు వచ్చాయి. దీంతో గాయత్రి శాంతేగౌడ 9 ఓట్ల తేడాతో గెలిచినట్లు హైకోర్టు జులై 31న తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ప్రాణేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అక్కడ కూడా ఆయన అప్పీల్‌ను ధర్మాసనం కొట్టివేసింది. దీంతో న్యాయపరంగా అన్ని దారులు మూసుకుపోవడంతో, పదవి నుంచి తొలగింపు అవమానాన్ని తప్పించుకునేందుకు ఆయన శనివారం విధాన పరిషత్ ఛైర్మన్ బసవరాజ్ హొరట్టికి తన రాజీనామా లేఖను సమర్పించారు. వ్యక్తిగత కారణాలు, పార్టీ బాధ్యతలపై దృష్టి పెట్టేందుకే రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ తీర్పుతో, మిగిలిన ఒకటిన్నర సంవత్సరాల కాలానికి గాయత్రి శాంతేగౌడ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం.. రెస్టారెంట్‌లో తెగబడిన దుండగుడు



మొదటి పేజీ తరువాయి – ంస్టారెంట్ ప్రాంతంలో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం, శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రెస్టారెంట్ లోపల కాల్పులు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారుఈ ఘటనపై ట్విన్ ఫాల్స్ పోలీస్ చీఫ్ మాథ్యూ హిక్స్ శనివారం రాత్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరణాలు సంభవించాయని ధ్రువీకరించిన ఆయన, గాయపడిన పలువురిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాల్పులకు తెగబడిన అనుమానిత దుండగుడు కూడా మరణించినట్లు హిక్స్ ప్రకటించారు. అయితే, నిందితుడు ఎలా చనిపోయాడనే వివరాలు వెల్లడించలేదు. "మేము నిందితుడి గుర్తింపు, దాడి వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ఆయన వివరించారు. కాల్పుల సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని వంతెన సహా పలు రోడ్లను మూసివేసి, ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి ఘటనే సియాటిల్‌లో జరిగింది. ఓ ఫుడ్ ఫెస్టివల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు.

## ఇంటింటికీ టీడీపీ: ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు

మొదటి పేజీ తరువాయి – నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?

మొదటి పేజీ తరువాయి – సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని జగన్ నిలదీశారు. చిప్పగిరి మండలం నేమకల్లులో టీడీపీ శ్రేణులు తమ పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయగా, ప్రాణభయంతో ఆ కార్యకర్త ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడని జగన్ వివరించారు. బాధితుడికి అండగా నిలబడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపైనే టీడీపీ వారు రాళ్లతో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన సోదరుడు గాయపడ్డాడని తెలిపారు. వాస్తవానికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాల్సింది పోయి, బాధితుడైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. అర్ధరాత్రి పోలీసులు జరిపిన దౌర్జన్యం బయటకు రాకూడదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంట్లోని సీసీటీవీ హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లారని, సాక్ష్యాలను కాపాడాల్సిన పోలీసులతోనే సాక్ష్యాలను మాయం చేయిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే తరహా రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. "అధికారం, పోలీసు బలం శాశ్వతం కాదు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అర్ధరాత్రి అరెస్టులు చేసినా వైసీపీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తూ అరాచక పాలనపై పోరాటం కొనసాగిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

## వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి

మొదటి పేజీ తరువాయి – బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం.. యువతకు ప్రధాని మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి – రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## కొలీజియంలో మళ్లీ అపారదర్శకత

మొదటి పేజీ తరువాయి – 'జ్యుడీషియల్ ట్రాన్స్‌పరెన్సీ ఇండెక్స్' నివేదిక ఆవిష్కరణ సభలో జస్టిస్ భుయాన్ ప్రసంగించారు. ఇటీవల వెలువడిన చివరి మూడు కొలీజియం తీర్మానాల్లో న్యాయమూర్తుల పదోన్నతులకు ఎలాంటి కారణాలూ పేర్కొనలేదని ఆయన గుర్తుచేశారు. "గతంలో కొన్నిసార్లు మొక్కుబడిగా ఉన్నప్పటికీ, కనీసం కొన్ని కారణాలనైనా చెప్పేవారు. కానీ ఇప్పుడు ఆ పద్ధతి కూడా లేకపోవడం పారదర్శకతా సూత్రానికి తిరోగమనమేనా?" అని ఆయన ప్రశ్నించారు. కారణాలు వెల్లడించకపోవడం వల్ల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన న్యాయమూర్తుల సేవలను గుర్తించడంలో విఫలమవుతున్నామని జస్టిస్ భుయాన్ అన్నారు. ఇదే సమయంలో, వ్యవస్థలోకి కొందరు అనర్హులు ప్రవేశించడానికి ఆస్కారం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ హైకోర్టు మాజీ న్యాయమూర్తి విశ్వహిందూ పరిషత్ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఉదాహరణగా చూపారు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, అలాంటి వ్యక్తులు వ్యవస్థలోకి రాకుండా ఉండాలంటే నియామకాలపై బహిరంగ చర్చ జరగాలని, కారణాలు వెల్లడించాలని స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ సౌరభ్ కిర్పాల్ నియామకంపై గతంలో కొలీజియం ఇచ్చిన వివరణాత్మక తీర్మానాన్ని ఆయన ప్రశంసించారు. అయితే, ఆ నియామకం ఇంకా కార్యరూపం దాల్చలేదన్న విషయాన్ని గుర్తుచేస్తూ, అది వేరే చర్చ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అడ్వకేట్లు సౌరభ్ కిర్పాల్, ఆదిత్య సంధి కూడా పారదర్శకతకు మద్దతు తెలిపారు. నిష్పక్షపాత కారణాలను వెల్లడించడం ద్వారా ఏకపక్ష నిర్ణయాలను నిరోధించవచ్చని కిర్పాల్ అన్నారు. కొలీజియం సిఫార్సులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచే ప్రభుత్వం కూడా పారదర్శకంగా ఉండాలని సంధి అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం, జవాబుదారీతనం మధ్య సమతుల్యతపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చ నేపథ్యంలో జస్టిస్ భుయాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమకు న్యాయమూర్తులుగా ఎవరు వస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు ఉందని జస్టిస్ భుయాన్ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పారదర్శకత అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

## జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు

మొదటి పేజీ తరువాయి – కాషాయ రంగు జెర్సీని ప్రవేశపెట్టడంపై మొదలైన చర్చ రాజకీయ రంగు పులుముకుంది. మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా దీనిపై స్పందించారు. జెర్సీ మార్పు ఒక్కటే కాదని, చరిత్రను మార్చే ప్రయత్నాలు జరిగినా దేశ యువత తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడిన ఆమె, దేశ ఆత్మను మాత్రం మార్చలేరని అన్నారు. జెర్సీ మార్చినా, విద్యా విధానంలో చరిత్రను తిరగరాయాలని చూసినా ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌లో యువత వ్యక్తం చేసిన అభిప్రాయాలే దేశ స్వరమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటం అహింస, సత్యం అనే విలువలపై నిర్మితమైందని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి పాత్ర లేదని, ఈ విషయాన్ని దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిందని చెప్పారు. సోదరభావం, ఐక్యత, సత్యం, అహింసలోనే దేశ ఆత్మ ఉందని ప్రియాంక స్పష్టం చేశారు. ద్వేషం రెచ్చగొట్టినా, హింసను ప్రోత్సహించినా భారత మూల విలువలను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని చెప్పారు. రాజకీయ భావజాలం పేరుతో దేశ స్వభావాన్ని మార్చడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ కోసం ప్రకటించిన కొత్త జెర్సీపై భారత హాకీ మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత హాకీ అంటే అభిమానులకు ముందుగా గుర్తుకొచ్చేది నీలం జెర్సీయేనని చెప్పారు. తాను ఎన్నో ఏళ్లు దాన్నే ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించానని గుర్తుచేశారు. అభిమానుల మనసుల్లో ఆ రంగుకే ప్రత్యేక స్థానం ఉందని, అలాంటప్పుడు కాషాయ రంగును ఎందుకు ఎంచుకున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. రస్కిన్హా వ్యాఖ్యల తర్వాత హాకీ ఇండియా కొత్త జెర్సీ రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించింది. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, విజయానికి ప్రతీకగా ఎంచుకున్నట్లు తెలిపింది. భారత జాతీయ పతాకం, ఉదయించే సూర్యుడి స్ఫూర్తితో ఈ రంగును తీసుకున్నామని పేర్కొంది. అశోక చక్రాన్ని గుర్తు చేసే నేవీ బ్లూ అంచులు, మండల కళారూపాలు, సుదర్శన చక్రం స్ఫూర్తితో రూపొందించిన డిజైన్ భారత సంస్కృతి, ఐక్యత, పురోగతిని

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

మొదటి పేజీ తరువాయి – ఇది మరో కీలక పరిణామం. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8 గంటలకు ఇరాన్‌పై దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. "పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ చేసిన దాడి ప్రయత్నానికి ఇది గట్టి సమాధానం" అని సెంట్‌కామ్ పేర్కొంది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన 24 గంటల్లోపే ఈ దాడులు జరగడం గమనార్హం. అయితే, ఇరాన్ క్షిపణులను తమ వాయు రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను "చాలా గట్టిగా దెబ్బతీస్తామని" హెచ్చరించారు. అమెరికా దాడుల తీవ్రత, లక్ష్యాల వివరాలను సెంట్‌కామ్ వెల్లడించనప్పటికీ, ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ ప్రావిన్సులైన హార్మోజ్‌గాన్, ఖుజెస్థాన్‌తో పాటు పర్షియన్ గల్ఫ్‌లోని కొన్ని దీవులపై దాడులు జరిగినట్లు పేర్కొంది. క్వెష్మ్ ద్వీపంలోని నివాస ప్రాంతాలపై దాడులు జరగడంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష దాడులకు విరామం లభించగా, తాజా ఘటనతో సైనిక చర్యలు మళ్లీ తెరపైకి వచ్చాయి. దౌత్యపరమైన ప్రయత్నాలు మరోసారి విఫలమైనట్లు ఈ పరిణామం సూచిస్తోంది. అమెరికా సైన్యం దూకుడు చర్యలకు ప్రతిస్పందనగానే తాము దాడి చేశామని ఇరాన్ గతంలో పేర్కొంది. మరోవైపు, సైనిక దాడులతో పాటు ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేస్తున్నట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. నౌకలను దారి మళ్లించామని, రెండు నౌకలను నిలిపివేశామని, మరో రెండు నౌకలను తనిఖీ చేశామని సెంట్‌కామ్ తెలిపింది. సైనిక, ఆర్థిక, నావికాపరమైన ఒత్తిడి ద్వారా టెహ్రాన్‌ను కట్టడి చేయాలన్న అమెరికా వ్యూహంలో భాగంగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి.

## జిల్లా బాల్ బ్యాట్మెంటన్ టోర్లమెంట్ కు నాతవరం విద్యార్థులు




**నాతవరం ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి విశాఖ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ టోర్లమెంట్ ఆదివారం పీఎం పాలెం లో జరిగినందున నాతవరం మండలం నుండి శాంతినికేతన్ స్కూల్ నుండి పి ఈ టి టీచర్ పైల స్వామి నాయుడు ఆధ్వర్యంలో క్రీడల్లో పాల్గొనడం జరిగింది వీరి జిల్లా స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నప్పటికీ. పోటీ తీవ్రంగా ఉండడంతో 250 మంది క్రీడాకారులు పోటీలో ఉండడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టులో అవకాశం దక్కలేదు ఈ సందర్భంగా శాంతినికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలెం కొండబాబు నాతవరం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని నిరంతరం సాధన పట్టుదలతో తదుపరి టోర్లమెంట్ మరియు జిల్లా సెలక్షన్ లో తప్పకుండా విజయం సాధించి రాష్ట్రస్థాయిలో నాతవరం మండలానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు కే. గీత ఎల్. హేమామృత జి. తనుజ శాంతినికేతన్ స్కూల్ నుండి కె. సింహాద్రి కె. నాని తదితరులు పాల్గొన్నారు

## రెండు ద్విచక్ర వాహనాలు డి యువకుడు మృతి





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** రెండు ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారిలో బలంగా డిక్కోవడంతో యువకుడు మృతి చెందారు. ఈ ఘటనపై స్థానికులు కొయ్యూరు పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలో రామనాపల్లి గ్రామానికి చెందిన పాడి రాజా ( 25) తోటలూరు వెళ్లి యూటర్న్ తీసుకుంటుండగా కేడీపేట నుండి వస్తున్న కొర్రు లక్ష్మణ్, గుడాల సింహాచలం బైకుతో అతి స్పీడ్ తో దీక్కోవడంతో పాడి రాజా జాతీయ రహదారిపై పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. దీంతో స్థానికులు గాయపడిన రాజాను, కృష్ణ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆటోల తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు తెలిపారు. అలాగే గాయపడిన కొర్ర లక్ష్మణ్, గుడాల సింహాచలం వైద్య సేవ నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీంతో మృతుడి తండ్రి సత్తిబాబు పోలీసులు కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని నర్సీపట్నం పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు తెలిపారు.

**వాహనదారులు యూ. టర్న్ తీసుకోవడంలో జాగ్రత్త వహించాలి.**
**కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు**

వాహనదారు లు యూటర్న్ లు తీసుకునే సమయంలో వెనుక నుండి వచ్చే వాహనాలను తప్పనిసరిగా గమనించాలని తెలిపారు. అలాగే అతివేగం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. వాహనదారులుముఖ్యంగా హెల్మెట్లు ధరించాలని ప్రయాణికులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు

## పాత ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలి


సిపిఐ పార్టీ మండల కార్యదర్శి "ఉల్లి సూరిబాబు"జేఏసీ మండల కార్యదర్శి కొర్ర తిరుపతి డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ కార్యాలయాలకు, రాజేంద్రపాలెం పిహెచ్సీకి వచ్చే రోగులు సౌకర్యార్థం పాత ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జేఏసీ మండల కార్యదర్శి కొర్ర తిరుపతి అధికారులను కోరారు. ఆదివారం వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వివిధ పనులపై నిత్యం వందలాదిమంది ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని అలాగే వివిధ రోగాలతో వైద్య సేవలు నిమిత్తంరోగులు,వారి బంధువులు వస్తుంటారని వారికి మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలు అయితే మరింత అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ విషయమై గతంలో సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. గిరిజన ప్రాంత ప్రజల సౌకర్యార్థం ప్రజా మరుగుదొడ్లు నిర్మించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## మిత్రుడి కుటుంబానికి 55,000 ఆర్థిక సాయం





**దేవనకొండ ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ్సానా 2008 పదవ తరగతి పూర్వ విద్యార్థి, గుడిమిరాళ్ళ గ్రామానికి చెందిన మునిరంగడు జులై 29న బుర్రకుంట వద్ద విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు మరణించారు. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన మరణంతో భార్య, ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఉాజ-2008 బ్యాచ్ మిత్రులు చొరవ తీసుకుని ?55,000 నగదు సేకరించారు. ఆదివారం గుడిమిరాళ్ళలో మునిరంగడు భార్యకు ఈ ఆర్థిక సాయాన్ని మిత్రులు నేరుగా అందజేశారు. కష్టసమయంలో అండగా నిలిచిన మిత్రులందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్సీపీ ఎస్సీ నాయకులు మాండ్ల వెంకటేశ్వర్లు గారి మృతి పట్ల ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సంతాపం





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల పట్టణానికి చెందిన వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మాండ్ల వెంకటేశ్వర్లు గారు (50 )ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం పట్ల యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులు భార్య పిల్లలు శోకసముద్రంలో మునిగిపోయారు ఇది తెలుసుకున్న ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటామని ఫోన్ ద్వారా దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులకు తెలియజేయడం జరిగింది వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ... ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను

# జీవో నెంబర్ 3, 1/70 చట్టంపై మంత్రులు ప్రకటించిన హైపవర్ కమిటీని తిరస్కరిస్తున్నాం

ఆదివాసీలకు 100శాతం రిజర్వేషన్‌పై ఆగస్టు 9న సీఎం తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలి

ఆగస్టు 8న రాష్ట్రవ్యాప్త మన్యం బంద్‌కు జీవో నెం.3, 1/70 చట్టం పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు

ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు పి అప్పలనర్స పిలుపు



**పాడేరు (కొయ్యూరు) అల్లూరి జిల్లా ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసీల రాజ్యాంగ హక్కులు, భూములు, ఉద్యోగ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం గత కొంతకాలంగా కొనసాగుతున్న పోరాటంలో భాగంగా, ప్రభుత్వం ప్రకటించిన హైపవర్ కమిటీపై 1/70 చట్టం, జీవో నెం.3 రిజర్వేషన్ సాధన కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఆదివాసీలకు 100శాతం రిజర్వేషన్ అమలు కోసం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని అమలు చేయకుండా, సమస్యను మరింత ఆలస్యం చేసే విధంగా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని ఆదివాసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గతంలో జీవో నెం.3 ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ యువతకు లభించిన ఉద్యోగ అవకాశాలు, ఆ రిజర్వేషన్ రద్దు తర్వాత ఏర్పడిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలి.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 9వ తేదీన ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలిని. ఆగస్టు 9 న ఆర్డినెన్సు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి వచ్చే 6 నెలల్లో అసెంబ్లీ లో 5 వ షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలి. ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గారితో ఐటీడీఏ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఆదివాసీ సంఘాల అభిప్రాయం సేకరించిన ప్రభుత్వం నివేదికను బహిర్గతం చేయకుండా మరో సారి కాలయాపన కోసం హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తామనడం అన్యాయం. నూరు శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రభుత్వం నైతిక బాధ్యతని, ఇది రాజకీయ నిర్ణయం అన్నారు. అంతేకాకుండా ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ కల్పించాలని న్యాయ సలహాలు, సూచనలు కోసం హై కోర్టు అడ్వకేట్ జనరల్ వద్ద కూడా ఫైల్ కూడా పెండింగ్ ఉందని, ప్రభుత్వం కావాలని జాప్యం చేస్తూ ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కమిటీ భావిస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, హక్కుల రక్షణకు కీలకమైన 1/70 చట్టంపై సుప్రీంకోర్టులో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలి.2023 లో పిటిషన్ ఫైల్ అయిన కూడ ఆదివాసీ ప్రజలకు మద్దతుగా కనీసం కౌంటర్ ఆపిడవిట్ దాఖలు చేయకపోవడం దారుణం గా ఉంది. మరోపక్క రోజు రోజుకు ఆదివాసీ భూభాగం అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వం చర్యలు శూన్యం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ పరిరక్షణ కోసం ప్రభుత్వం ఐదో షెడ్యూల్ ఏరియా భూ పరిరక్షణ కమిషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1లో కొనసాగిస్తూ ప్రభుత్వం తక్షణ ఉత్తర్వులు ఇవ్వాలి. ఇప్పటికే జోన్ 2లోనే అల్లూరి సీతారామరాజు జిల్లా ఆన్ లైన్ లాగిన్ లో ఉందని, మారుస్తామని మంత్రులు హామీ ఇచ్చారని, కానీ ఆచరణ లో చర్యలు లేవని అన్నారు. ఫలితంగా జిల్లా లో ఉన్న ఉద్యోగస్తులు తీవ్రమైన ఆందోళన కు గురవుతున్నారని తెలిపారు. ఆదివాసీ సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశించినప్పటికీ, ఇప్పటి వరకు స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం పట్ల ఆదివాసీ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. హైపవర్ కమిటీ పేరుతో సమస్యను వాయిదా వేయడం కాకుండా, రాజ్యాంగబద్ధమైన హక్కులపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసీల భవిష్యత్తు, యువత ఉపాధి అవకాశాలు, 5వ షెడ్యూల్ రక్షణ అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఆగస్టు 8న మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రజలకు, యువతకు, ప్రజాసంఘాలకు జీవో నెం.3,1/70 చట్టం పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిస్తుందన్నారు.

**ఆగస్టు 7 నా అరణ్య గర్జన సభను విజయవంతం చేయండి.**

ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, జీవో నెంబర్ 3,1/70 చట్టం పరిరక్షణ పోరాట కమిటీ జిల్లా నాయకులు సాగిన ధర్మనపడాల్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తారడ రాము, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు వంతల నాగేశ్వరరావు, డి ఎల్ వో రాష్ట్ర నాయకులు పెనుమాల రంజిత్ కుమార్,మూల్ నివాసి సంఘ్, రాష్ట్ర నాయకులు కర్జ వై కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్ శ్రీను, జీవన్, నిరుద్యోగుల సంఘం నాయకులు భాను సిహెచ్ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతాల కృష్ణ, సంఘం నాయకులు చిన్నారావ్, బొండ గంగాధరం, మహిళా సంఘం నేత చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో ఏలేరుకు జీవం - జగ్గంపేట, పిఠాపురంలో 53 వేల ఎకరాలకు సాగునీరు విడుదల - రైతుల్లో సంబరాలు... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ, కిర్లంపూడి, ఆగస్టు 2:** జగ్గంపేట, పిఠాపురం నియోజకవర్గాల్లోని 53 వేల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలు చేరాయి. గోదావరి ఎడమ కాలువ ప్యాకేజీ-3 నుంచి ఏలేరు ప్రధాన కాలువకు అనుసంధానం చేసి కిర్లంపూడి, పెద్దాపురం, గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లోని బ్రాంచ్ కెనాల్‌లకు ఆదివారం సాగునీటిని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు విడుదల చేశారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం వద్ద గోదావరి తల్లికి, ఏలేరు కాలువకు ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చిన తర్వాత నీటి విడుదల ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సూపర్ ఏలినో ప్రభావంతో రైతులు పడుతున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అత్యవసర చర్యలు తీసుకున్నారు.

- పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా 1400 క్యూసెక్కుల గోదావరి జలాలను ఏలేరు ప్రాజెక్టులోకి లిఫ్ట్ చేస్తున్నారు.
- కృష్ణవరం వద్ద పోలవరం కాలువ నుంచి అదనంగా 750 క్యూసెక్కుల నీటిని ఏలేరు ఆయకట్టు, పిఠాపురం బ్రాంచ్ కెనాల్‌కు విడుదల చేశారు.
- దీనితో జగ్గంపేట, పిఠాపురం ప్రాంతాల్లోని 53 వేల ఎకరాలకు సకాలంలో నీరు అందుతుందని వరి, ఉద్యానవన పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉంది. ఏలేరు పరివాహక రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన నీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పోలవరం-ఏలేరు కాలువ అనుసంధానం పూర్తయితే పిఠాపురం, జగ్గంపేట ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, వ్యవసాయమే అభివృద్ధికి వెన్నెముక అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, కాలువల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని జ్యోతుల నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఏలేరు వైస్ చైర్మన్ ఊట నాని బాబు, తోట రవి, తోట గాంధీ, కొత్త కొండబాబు,భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, చదరం చంటిబాబు, పిఠాపురం జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసరావు, బోదిరెడ్ల సుబ్బారావు, పాతం శెట్టి మురళీకృష్ణ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, టిడిపి, జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడీపై సానుభూతి కంటే రాష్ట్ర ప్రజల సమస్యలపై మాట్లాడండి పవన్ కళ్యాణ్

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ముందుగా కార్మికులకు న్యాయం చేయాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్రకుమార్



**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థి--యువజన ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలు తనను ఎంతగానో బాధించాయని చెప్పడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించడం నేరం కాదు. ప్రశ్నల వెనుక ఉన్న ఆవేదనను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ, నిరుద్యోగం, ప్రజా సమస్యలపై యువత ఆందోళన వ్యక్తం చేస్తుంటే, ఆ సమస్యలపై మాట్లాడకుండా కేవలం ప్రధానమంత్రి గురించి మాట్లాడటం రాష్ట్ర ప్రజలు ఆశించిన నాయకత్వం కాదు. మార్పు కోసం పవన్ కళ్యాణ్‌ను నమ్మిన యువతకు ఇది నిరాశ కలిగించే పరిణామం. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ముందుగా తన శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ, శానిటేషన్, వాటర్ వర్క్స్, స్వచ్ఛ భారత్ కార్మికుల జీవితాలను చూడాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే శానిటేషన్ కార్మికుడి శ్రమే పునాది. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు లేవు. ఉద్యోగ భద్రత లేదు. నెలల తరబడి వేతనాలు ఆలస్యమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వారి సమస్యలను పరిష్కరించకుండా వేదికలపై అభివృద్ధి ప్రసంగాలు చేయడం వల్ల పేద కార్మికుడి ఆకలి తీరదు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులను దేశానికి సేవకులుగా కొనియాడారు. కానీ నేడు అదే కార్మికులు గౌరవప్రదమైన వేతనం, సామాజిక భద్రత, భద్రమైన పని పరిస్థితుల కోసం పోరాడాల్సి వస్తోంది. ప్రచారంలో కనిపించిన గౌరవం వారి జీవితాల్లో ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. అభివృద్ధి అంటే విమానాశ్రయాలు నిర్మించడం మాత్రమే కాదు. గ్రామాల్లో పని చేసే కార్మికుడికి గౌరవప్రదమైన వేతనం, రైతుకు న్యాయం, యువతకు ఉపాధి, విద్యార్థులకు నమ్మకమైన విద్యా వ్యవస్థ కల్పించినప్పుడే అభివృద్ధికి అర్థం ఉంటుంది. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాని అభివృద్ధి గణాంకాలకే పరిమితమవుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, శ్రమజీవుల హక్కులను కాపాడడం, ప్రశ్నించే యువత గొంతును గౌరవించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. విమర్శలను సహించలేని రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయి. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే రాజకీయాలే ప్రజల విశ్వాసాన్ని గెలుస్తాయి. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ అధికారాన్ని మెప్పించే రాజకీయాలకు బదులుగా ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించాలి. గ్రామపంచాయతీ, శానిటేషన్, వాటర్ వర్క్స్, స్వచ్ఛ భారత్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆకాంక్షలను విస్మరించే ఏ ప్రభుత్వానికైనా చివరికి ప్రజలే తీర్పు చెబుతారు.

## పంచా గ్రామాల భూ సమస్యపై మాజీ సీఎం జగన్‌కు కర్రి స్వామి వినతి




**విశాఖపట్నం,ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నం పర్యటనకి వచ్చిన వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 98వ వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి 98వ వార్డు పరిధిలోని పంచా గ్రామాల భూ సమస్యపై వినతిపత్రం సమర్పించారు.భూ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.పంచా గ్రామాల భూ సమస్య పరిష్కారానికి ఇప్పటికే సుమారు 70 శాతం మేర ప్రక్రియ పూర్తయిందని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారని కర్రి స్వామి తెలిపారు.మిగిలిన ప్రక్రియను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేసి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని జగన్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.పంచా గ్రామాల భూ సమస్య పరిష్కారం కోసం 98వ వార్డు ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని కర్రి స్వామి స్పష్టం చేశారు.ప్రజలకు న్యాయం జరిగే వరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## మాచవరం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్. ఏఎస్ఐ విజయ శేఖర్



**మాచవరం ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** మాచవరం పోలీస్ స్టేషన్లో ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏఎస్ఐ విజయ శేఖర్ తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి అలజడు లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని రౌడీ షీటర్లకు సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. నిబంధనలు అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

## దోర్నాల మండలం పాస్టర్స్ గుండెపోటుతో మరణించిన మాండ్ల వెంకటేశ్వర్లు కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థనలు




**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం సుందరయ్య కాలనీకి చెందినవారి మాండ్ల వెంకటేశ్వర్లు (50) గుండెపోటుతో మరణించడం జరిగింది మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు దుఃఖం సాగరంలో మునిగిపోయారు దోర్నాల మండల పాస్టర్స్ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని పాస్టర్స్ అందరూ ప్రార్థించి రావడం జరిగింది

## సింగుపల్లి గ్రామంలో ఘనంగా 101 బూత్ లో 7వ రోజు "ఇంటింటి తెలుగుదేశం" కార్యక్రమం




**పుల్లల చెరువు ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ పోట్ల గోవింద్ , మండల సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య , మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వర రెడ్డి , ముట్టుకుల టీడీపీ నాయకులు గద్దె మెకానిక్ వెంకటేశ్వర్లు ,గద్దె నారాయణ , డీలర్ తెల్లమెకల వెంకటేశ్వర్లు యాదవ్ , తెల్లమెకల వీర అవులయ్య యాదవ్ , అలాగే గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలుపులమ్మ లోవ ఆదివారం భక్తజనంతో కళలాడింది



తుని **ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవ దేవస్థానం ఆదివారం అశేష భక్తజనంతో కళకళలాడింది.. వేకువ జాము నుంచే వందలాది వాహనాల్లో భక్తజనం తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.. మొక్కుబడులు చెల్లించుకున్నారు.. సుమారు 65 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నట్లు అంచనా.. ఆలయ పరిసరాల్లోనూ, ప్రైవేటు తోటల్లో ఉన్న కాటేజీల్లోనూ వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు.. సాయంత్రం వరకు కుటుంబాలతో ఆనందంగా గడిపి తిరుగు ప్రయాణమయ్యారు.. వివిధ విభాగాల ద్వారా ఒక రోజు అమ్మవారికి రూ. 17.40 లక్షలు ఆదాయం వచ్చింది.. ఆలయ చైర్మన్ పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, ఈవో విశ్వనాథరాజు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు..

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన రామ్ కుమార్

కోలాటం బృందానికి చీరల పంపిణీ చేసిన బిజెపి నాయకులు చిలుకూరి రామ్ కుమార్

చకిరేవుపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి జాతీయ జెండా బిర్సా ముండా జెండాలు పంపిణీ






**రౌతులపూడి ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** బిజెపి కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇంచార్జి శ్రీ చిలుకూరి రాంకుమార్ అంపాడ గ్రామంలో మహిళలు కోలాటం నేర్చుకున్న సందర్భంగా వారికి చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా, రాబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటికి జాతీయ జెండాతో పాటు గిరిజన మహానేత బిర్సా ముండా జెండాను కూడా పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం ఈ జెండాలను ఎగురవేసి దేశభక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు లవుడు శ్రీను, బీజేవైఎం పూర్వ అధ్యక్షులు పాపారావు, నాయకులు అప్పలరాజు, రమణ, ఏసుబాబు, వీరబాబు, అప్పారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పేదల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

గత పాలనలో విధ్వంసం... ఇప్పుడు అభివృద్ధి.

సంక్షేమం: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట, ఆగస్టు 2:** పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో ఆదివారం కాట్రావులపల్లి టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరావు, సీతానగరం గ్రామ టిడిపి అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ( బుజ్జి) ఆధ్వర్యంలో నిర్వహించిన "రెండేళ్ల అభివృద్ధి - నమ్మకం - సంక్షేమం" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కాట్రావులపల్లి గ్రామంలో ఎమ్మెన్నార్ యూత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గ్రామంలో మహిళలు యువత పెద్ద ఎత్తున నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ హామీల అమలుతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.4 వేల నుంచి రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు పెంచి వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి ఆర్థిక సహాయం, దీపం-2 ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆటో డ్రైవర్లకు వార్షిక ఆర్థిక సహాయం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని వివరించారు. గత పాలనలో రాష్ట్రంలో విధ్వంసం కొనసాగిందని, ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త నినాదం తీసుకొచ్చి మాది గన్ కల్చర్ అంటూ ప్రజలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తోందని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేయడంతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, నక్కపల్లి ఉక్కు కర్మాగారం, గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కుంచే రాజా, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, వేమగిరి రాజు, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరావు,ఈ శ్రీను, గుడపాటి సత్యనారాయణ, పిండి రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం... రక్తసంబంధాలకు మించిన ఆత్మీయ బంధం

తల్లిదండ్రులకు కూడా చెప్పలేని మనసులోని మాటలను పంచుకునే నమ్మకమే నిజమైన స్నేహం.. ఆస్తిపాస్తుల కంటే మంచి మిత్రులే జీవితంలో గొప్ప సంపద

నా ఆత్మీయుడు నా స్నేహితుడు సిద్దు



**పుల్లల చెరువు ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా ఫ్రెండ్షిప్ డేను జరుపుకుంటారు. ఈ ఏడాది (2026) ఆగస్టు 2న ఫ్రెండ్షిప్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా స్నేహితులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ అనుబంధాన్ని మరింత బలపరుచుకుంటున్నారు. ఈ ప్రత్యేక దినోత్సవం స్నేహం అనే అమూల్యమైన బంధం విలువను మరోసారి గుర్తు చేస్తోంది. స్నేహం అనేది రక్తసంబంధం కాదు. అయినప్పటికీ జీవితంలో ఎన్నో బంధాల కంటే గొప్పదిగా నిలిచే అనుబంధం. తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు, రక్తసంబంధీకులకు కూడా చెప్పలేని మనసులోని మాటలను ఎలాంటి సంకోచం లేకుండా పంచుకునే వ్యక్తి నిజమైన మిత్రుడు. మన బాధను తన బాధగా భావించి ఓదార్చే వ్యక్తి, మన ఆనందాన్ని తన ఆనందంగా మార్చుకునే వ్యక్తి, కష్టకాలంలో అండగా నిలిచి ధైర్యం చెప్పే వ్యక్తే అసలైన స్నేహితుడు. నిజమైన స్నేహం స్వార్థం, డబ్బు, హోదా, కులం, మతం వంటి భేదాలకు అతీతంగా ఉంటుంది. జీవితంలో ఆస్తిపాస్తులు లేకపోయినా, ఆర్థికంగా సాధారణ స్థితిలో ఉన్న వ్యక్తులు కూడా మంచి స్నేహితుల సహకారం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. అవసరమైన సమయంలో చేయూతనిచ్చే ఒక మంచి మిత్రుడు ఏ సంపదతోనూ పోల్చలేని విలువైన ఆస్తి. అందుకే "సంపద కంటే స్నేహితులే గొప్ప బలం" అని పెద్దలు చెబుతుంటారు. నేటి సోషల్ మీడియా యుగంలో వేలాది మంది "ఫ్రెండ్స్" జాబితాలో ఉన్నప్పటికీ, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నిజమైన మిత్రులు మాత్రం కొద్దిమందే ఉంటారు. విజయాల్లో చప్పట్లు కొట్టేవారు చాలామంది కనిపిస్తారు. కానీ అపజయంలో భుజం తట్టి "నేనున్నాను" అని ధైర్యం చెప్పే వ్యక్తే నిజమైన స్నేహితుడు. ఫ్రెండ్షిప్ డే అనేది కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాదు. పాత స్నేహాలను గుర్తు చేసుకోవడం, దూరమైన మిత్రులను మళ్లీ పలకరించడం, అపార్థాలను తొలగించి బంధాలను మరింత బలపరచుకోవడం, జీవితంలో స్నేహం విలువను గుర్తు చేసుకోవడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా చిన్న చిన్న మనస్పర్థలు, అపార్థాలు లేదా అహం కారణంగా దూరమైన స్నేహితులు ఒక్కసారి తమ మనసును ప్రశాంతంగా ప్రశ్నించుకోవాలి. ఒక చిన్న ఫోన్ కాల్, ఒక ఆప్యాయమైన సందేశం లేదా ఒక ఆత్మీయ పలకరింపు ఎన్నో సంవత్సరాలుగా దూరమైన స్నేహాన్ని మళ్లీ దగ్గర చేయగలదు. జీవితం చాలా చిన్నది. అహం కోసం విలువైన బంధాలను కోల్పోవడం కంటే, ప్రేమతో ఒక అడుగు ముందుకు వేయడం గొప్పది. ఈ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా పాత విభేదాలను పక్కనపెట్టి, స్నేహితులను మరోసారి కలవడం లేదా కనీసం ఒక ఫోన్ కాల్ చేసి పలకరించడం ద్వారా స్నేహ బంధానికి కొత్త ఊపిరి పోయాలని ఈ ప్రత్యేక దినోత్సవం సందేశం ఇస్తోంది. కాలం మారినా, పరిస్థితులు మారినా, నిజమైన స్నేహం మాత్రం ఎప్పటికీ మారదు. కష్టాల్లో తోడుగా నిలిచే మిత్రుడే జీవితంలో గొప్ప సంపద. అలాంటి స్నేహితులను గౌరవించడం, వారి విలువను గుర్తించడం, స్నేహ బంధాన్ని జీవితాంతం నిలబెట్టుకోవడమే ఫ్రెండ్షిప్ డే యొక్క నిజమైన స్ఫూర్తి. "బంధాలు జన్మతో వస్తాయి... స్నేహం మాత్రం మనసుతో ఏర్పడుతుంది. ఆ మనసుల కలయికే జీవితాంతం నిలిచే నిజమైన సంపద." ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మా మిత్ర బృందం తరపున ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి స్నేహబంధాలను మరింత బలపరుచుకుంటూ, ప్రేమ, నమ్మకం, ఆప్యాయతలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# 53 వేల ఎకరాలకు గోదావరి జలాలు-జ్యోతుల నెహ్రూ,తుమ్మల బాబు

ఏలేరు ఆయకట్టుకు సాగునీటి విడుదల..రైతుల్లో హర్షం




**కిర్లంపూడి, ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట,పిఠాపురం నియోజకవర్గాల పరిధిలోని 53 వేల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలు చేరాయి.గోదావరి ఎడమ కాలువ ప్యాకేజీ-3 నుంచి ఏలేరు ప్రధాన కాలువకు నీటిని అనుసంధానించి కిర్లంపూడి,పెద్దాపురం,గొల్లప్రోలు,పిఠాపురం మండలాల్లోని బ్రాంచ్ కాలువలకు ఆదివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు నీటిని విడుదల చేశారు.కిర్లంపూడి మండలం కృష్ణవరం వద్ద గోదావరి తల్లికి,ఏలేరు కాలువకు ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించిన అనంతరం నీటి విడుదల ప్రారంభించారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టిందని జ్యోతుల నెహ్రూ తెలిపారు.పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 1,400 క్యూసెక్కుల గోదావరి జలాలను ఏలేరు ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తుండగా కృష్ణవరం వద్ద పోలవరం కాలువ నుంచి మరో 750 క్యూసెక్కుల నీటిని ఏలేరు ఆయకట్టు,పిఠాపురం బ్రాంచ్ కాలువకు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.దీంతో 53 వేల ఎకరాలకు సకాలంలో సాగునీరు అందడంతో వరి,ఉద్యాన పంటలకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.ఏలేరు పరివాహక రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నీటి సంఘాల ప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారని నెహ్రూ పేర్కొన్నారు.పోలవరం-ఏలేరు కాలువ అనుసంధానం పూర్తయితే జగ్గంపేట,పిఠాపురం ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని,వ్యవసాయమే అభివృద్ధికి వెన్నెముక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్,ఏలేరు వైస్ చైర్మన్ ఊటా నానిబాబు,ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు,తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్లు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, నాయకులు కొత్త కొండబాబు,నీలం శ్రీను,అనుకుల శ్రీకాంత్,పిఠాపురం జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసరావు,దాసరి సీతారామకృష్ణ, బొదిరెడ్ల సుబ్బారావు,పాఠంశెట్టి మురళీకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు,నీటి సంఘాల ప్రతినిధులు,టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి,సంక్షేమం-కొమ్ముల కన్నబాబు

చిన శంకర్లపూడిలో మిరియాల శ్రీను ఆధ్వర్యంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం

అభివృద్ధి,సంక్షేమంపై విస్తృత ప్రచారం



**ప్రత్తిపాడు ,ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.గ్రామ మాజీ ఎంపీటీసీ,క్లస్టర్ 4 కో కన్వీనర్ మిరియాల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్,క్లస్టర్ 4 ఇన్‌చార్జ్ కొమ్ముల కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించే కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొమ్ముల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన,రహదారులు,తాగునీరు,విద్య,వైద్యం,రైతులు,మహిళలు,యువత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు.ప్రజలకు అందుతున్న సంక్షేమం,జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లక్ష్యమన్నారు.కార్యక్రమంలో నాయకులు బద్దేటి వెంకటరావు,కొట్టేటి బాబురావు,కర్రి నూకరాజు,కర్రి వీరబాబు,దువ్వా గంగబాబు,మిరియాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా సంకటాహరచతుర్థి హోమం..



**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో స్థానిక తత్వమసి అయ్యప్ప ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రహల్లాద శర్మ ఆధ్వర్యంలో ఆదివారం సంకటహరచతుర్థి హోమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ హోమం ప్రతినెల జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భక్తులు వెంకటచలం వీరి ధర్మపత్ని మరియు లక్ష్మీనారాయణ వీరి ధర్మపత్ని భక్తాదులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసి తమ భక్తుని చాటుకున్నారు.

# బోనాల ఉత్సవాలను ప్రజలంతా సంతోషంతో జరుపుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ బొగ్గులకుంట లో దేవాదాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆషాఢ మాస బోనాల చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదివారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢ మాస బోనాల నిమ్మితం 22 కోట్ల రూపాయలు మంజూరు చేయగా. మలక్ పేట్ నియోజకవర్గానికి 106 మందిరాలకు గాను 33 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మలక్ పేట్ నియోజకవర్గ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ. భవిష్యత్ తరాలకు సంస్కృతి,సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని అన్నారు.

# చేనేత కళాకారుల కూలి రేట్లు వెంటనే పెంచాలి...!

చేనేత కార్మిక సంఘం డిమాండ్

మాస్టర్ వీవర్స్ అసోసియేషన్‌కు వినతి పత్రం సమర్పణ



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు పట్టణం ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** కరోనా సమయంలో తగ్గించిన చేనేత కార్మికుల కూలీలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు జూలూరు ఆంజనేయులు గంజి యాదగిరి వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, 2019లో వచ్చిన కరోనా మహమ్మారి సంక్షోభం కారణంగా మాస్టర్ వీవర్ల పరిస్థితిని అర్థం చేసుకుని, కార్మికులు తమ వేతనాల్లో (కూళ్లల్లో) కోతకు అంగీకరించారని గుర్తుచేశారు..అయితే, కరోనా కష్టకాలం ముగిసి ఐదేళ్లు గడుస్తున్నా మరియు నిత్యావసర వస్తువుల ధరలు, ఇంట్లో వాడే ప్రతి వస్తువు ఖర్చులు భారీగా పెరిగినా...ఇప్పటివరకు తగ్గించిన కూలీలను పెంచకపోవడం తీవ్ర విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు..అహర్నిశలు కష్టపడి అద్భుతమైన వస్త్రాలను నేసే చేనేత కళాకారులు నేడు పెరిగిన ద్రవ్యోల్బణంతో కుటుంబాన్ని పోషించుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు..ఇప్పటికైనా మాస్టర్ వీవర్స్ స్పందించి, కళాకారుల శ్రమను గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లను పునరుద్ధరించి, తగినంత వేతనం పెంచాలని కోరారు..కార్మికుల న్యాయమైన డిమాండ్లపై మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించి తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు..చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం సభ్యులు తిరందాసు శ్రీనివాసులు, జూలూరు వెంకటేశం, బొల్ల జనార్ధన్, వర్కాల విజయ్ కుమార్, కర్నాటి శ్రీనివాసులు, గుర్రం రాము, చెరుపల్లి రాఘవేంద్ర, పద్మ పవన్ కుమార్, జూలూరు మల్లేష్, కలిమికొండ యాదయ్య మరియు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు...

# మహంకాళి అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన మహమ్మద్ ఇలియాస్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహంకాళి అమ్మవారికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారికి ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం షబ్బీర్ అలీ కుటుంబం నుండి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సర్పంచ్ నరసయ్య, మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్, బక్యాల రేఖ, సుదర్శన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, లింగం, కదిరి గోపాల్ రెడ్డి, బాలరాజు, వెంకటేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిక కుటుంబాలను పరామర్శించిన డైనమిక్ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో బాధిత కుటుంబాలను ఆదివారం డైనమిక్ లీడర్ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ కోలా బాలా గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు కృషి ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలను పూజారిటీ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి కష్టం వచ్చినా తలవంత కృషి కచ్చితంగా ఉంటుందని భరోసా ఇచ్చి ఓదార్చారు. వాయిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల సన్న బియ్యం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫరీద్ పేట్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తమ్ముడి స్వామి, మేకల మహేశ్వరి, బట్టన్ కి రాజు తో పాటు మేకల రాజు, కంఠం సిద్ధరాములు, కొంగల భూమేష్, దేవుళ్ళ శ్రీకాంత్, శేఖర్, స్వామి, మదనపల్లి సంతోష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షులుగా గుండెల శ్రవణ్ మాదిగ...!




**(అఖండ భూమి)ఆగస్ట్ 02 చండూరు మండలం:** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో గల స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నల్లగంటి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది..ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ చండూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షులుగా గుండెల శ్రవణ్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చండూరు మండల అధ్యక్షుడు గుండెల శ్రవణ్ మాదిగ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు ఇరిగి శ్రీశైలం మాదిగ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..అలాగే తన ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా నాయకులకు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులకు, సీనియర్ నాయకులకు మరియు మండలంలోని ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, మాదిగ సాధికారత కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ ఆశయాల సాధనకు చండూరు మండలంలో శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..మండలంలోని మాదిగ బిడ్డల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం అందుబాటులో ఉంటూ పోరాటాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు..మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు, చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..నూతనంగా ఎన్నికైన గుండెల శ్రవణ్ మాదిగకు ఈ సందర్భంగా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు...

# మునుగోడు లో కంటి విప్లవం...!

15 ఉచిత కంటి వైద్య శిబిరాలు, 11654 మందికి కంటి పరీక్షలు,2490 మందికి కంటి ఆపరేషన్లు, 5272 మందికి కండ్లజోళ్ల పంపిణీ

ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా నిరుపేద వృద్ధుల కండ్లలో వెలుగులు నింపుతున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి






**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో కంటి విప్లవం కొనసాగుతోంది..నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించి నాణ్యమైన చూపును అందించాలనే ముందుచూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు..దాంట్లో భాగంగానే ఆదివారం నాడు 16 వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు...కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మునుగోడు నియోజకవర్గ ముఖ్యనాయకులు ఈ 16వ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంబించారు...ఇప్పటివరకు 15 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 11654 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2490 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 5272 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు..మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చండూరు మండల ప్రజలకు చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చండూరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి, చౌటుప్పల్ లో చౌటుప్పల్ మండల, పట్టణ ప్రజలకు నిర్వహించిన 15 విడత వైద్య శిబిరంలో 1210 మందికి కంటి పరీక్షలు జరిపి 165 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు...మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు..రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు..ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు..దాంట్లో భాగంగానే ఆదివారం నాడు 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు..ఈ శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 157 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు..ఆపరేషన్లకు ఎంపికైన వారి హైదరాబాద్ నానక్ రాంగూడ లోని శంకరా కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్సకు పంపించారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు....

# చరిత్రకు పుట్టినిల్లు అభివృద్ధికి చిరునామా

మన కామారెడ్డి జిల్లా సంపూర్ణ విశ్లేషణ

అబ్రబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ సీనియర్ జర్నలిస్ట్

కామారెడ్డి జిల్లా (ఎం ఎస్ డబ్ల్యూ):

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి గడ్డ పుట్టుపూర్వోత్తరాలు, పాలించిన మహానుభావులు, నేటి అభివృద్ధి గురించి నా మనసులోని మాట మీ ముందు ఉంచుతున్నాను అని అఖిల భారత ఓసి సంఘం జాతీయ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి వివరించారు.

కామారెడ్డి పేరు ఎలా వచ్చింది? పాలించిన రాజులు ఎవరు?

కామారెడ్డికి ఆ పేరు దోమకొండ కోటను పాలించిన చిన్న కామిరెడ్డి మహారాజు పేరు మీదుగా వచ్చింది. ఆయన క్రీ.శ. 1600 నుండి 1640 వరకు ధర్మంగా, న్యాయంగా ఈ ప్రాంతాన్ని పాలించారు. అంతకు ముందు ఈ ఊరి పేరు కొడూరు హనుమండ్ల గుడి, కిష్టమ్మ గుడి, వేణుగోపాల స్వామి గుడి, విట్టలేశ్వర గుడి మన ఊరి వేల సంవత్సరాల చరిత్రకు సజీవ సాక్ష్యాలు.

మనల్ని పాలించిన రాజవంశాలు: అస్మక మహాజనపదం, శాతవాహనులు: తెలుగు నేల తొలి వెలుగులు.

కాకతీయులు: కాకర్త్య గుండన మహారాజు పాలించారు. మాచారెడ్డి మండలం బండ రామేశ్వర పల్లి రాజరాజేశ్వర స్వామి గుడిలో ఆయన శాసనం ఇప్పటికీ ఉంది. కాకతీయుల పాలనలో చెరువులు, గుడులు వెలిశాయి.

కొండవీడు రెడ్డి రాజులు1325-1448 వరకు సుభిక్షంగా పాలించారు.

కామినేని వంశం దోమకొండ కోటను నిర్మించి 300 ఏళ్లు పాలించిన ధర్మమూర్తులు.

నిజాం నవాబులు:బి 1724 నుండి 1948 వరకు హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్నాం.

దోమకొండ సంస్థానం తెలుగు నేల కీర్తి కిరీటం

మన కామారెడ్డి గడ్డకు వన్నె తెచ్చిన సంస్థానం దోమకొండ సంస్థానం కామినేని వంశ రాజులు ఈ కోటను నిర్మించి, కళలను, కవులను, పండితులను పోషించారు. దోమకొండ కోట గోడలు నేటికీ ఆ రాజుల పరాక్రమాన్ని, పరిపాలనా దక్షతను చెప్తాయి. దోమకొండ రాజులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారు. చెరువులు తవ్వించారు, గుడులు కట్టించారు, బాటసారులకు సత్రాలు వేయించారు. హిందూ ధర్మాన్ని కాపాడారు. నేటికీ దోమకొండ సంస్థానం వంశీయులు ప్రజల్లో గౌరవంగా బతుకుతున్నారు. వారి ఆశీస్సులు కామారెడ్డి జిల్లాపై ఎప్పుడూ ఉండాలి

కామారెడ్డి కింద ఉన్న ఇతర సంస్థానాలు:

బాన్సువాడ సంస్థానంబి - పూర్వం "బానవాసవాడి-70 అని పిలిచేవారు.

వ్యవసాయానికి పెట్టింది పేరు.

ఎల్లారెడ్డి సంస్థానం విద్యకు, వైద్యానికి పేరు.


కౌలాస్ కోట సంస్థానం చరిత్ర గలిగిన కోట.

ఈ సంస్థానాల రాజులందరూ ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకున్నారు. పాలనలోనే కామారెడ్డి ప్రాంతం సస్యశ్యామలమైంది.

పోలీస్ పటేల్, మాలి పటేల్ వ్యవస్థ - అప్పటి పరిపాలన.

నిజాం కాలంలో ప్రతి గ్రామానికి పోలీస్ పటేల్, మాలి పటేల్, పట్వారీ అనే పెద్ద మనుషులు ఉండేవారు. వీళ్ల లేనిదే గ్రామ పాలన సాగేది.

పోలీస్ పటేల్ఊరికి పెద్ద దిక్కు. గొడవలు పరిష్కరించేవారు. దొంగల భయం లేకుండా కాపలా కాసేవారు. పన్నులు సరిగా వసూలు చేసి నిజాం సర్కారుకు పంపేవారు. ఊరి లెక్క మొత్తం

ఆయన దగ్గర ఉండేది.

మాలి పటేల్ఎవరి పొలం ఎంత, ఎవరు ఎంత పన్ను కట్టాలి అని లెక్క రాసేవారు. భూమి కొలతలు వేసేవారు. పటేల్ అంటే ఊరికి ఒక గౌరవం, ఒక నమ్మకం.

పటేల్ రాజిరెడ్డి గొప్పతనంఎం

ఎల్బి1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ దయవల్ల మనకు నిజాం పాలన నుండి విముక్తి వచ్చింది. ఆ తర్వాత పటేల్ వ్యవస్థ పోయి వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వచ్చింది.

కామారెడ్డి ప్రజల గుండెల్లో పోలీస్ పటేల్ రాజిరెడ్డి ఎప్పటికీ నిలిచిపోయారు. ఆయన స్వాతంత్ర్యం వచ్చాక వీఆర్వోగా పనిచేశారు. పోలీస్ పటేల్ ఇంట్లో పుట్టి, ప్రజాసేవ ఒంటబట్టించుకున్నారు.

రాజిరెడ్డి అంటే ఎందుకు అంత గౌరవం?

నిజాయితీబి ఆయన హయాంలో ఒక్క ఎకరం భూమి రికార్డు కూడా తప్పుగా రాయలేదు. లంచం అనే మాట ఎరుగరు. పేదోడి కన్నీళ్లు తుడిచే మనిషి.

అన్ని పార్టీల వాడు:బి కాంగ్రెస్ అయినా, టీడీపీ అయినా, టీఆర్ఎస్ అయినా, బిజెపి అయినా, కమ్యూనిస్టు అయినా - "రాజిరెడ్డి అయితే న్యాయం జరుగుతుంది" అని అందరూ నమ్ముతారు. ఆయన ఎప్పుడూ పార్టీలు చూడలేదు, మనుషుల్ని చూశారు. నేటికీ పెద్ద దిక్కు:బి రిటైర్ అయ్యి 20 ఏళ్లు దాటినా, కామారెడ్డిలో ఏ పెళ్లి జరిగినా, ఏ చావు జరిగినా, ఏ భూమి తగాదా వచ్చినా "ముందు పటేల్ ని పిలవండి" అంటారు. ఆయన మాటకు ఎదురులేదు. ఊరికి పెద్ద మనిషి అంటే ఆయనే

ఇలాంటి నిజాయితీ గల, నిబద్ధత గల అధికారులు ఈ రోజుల్లో దొరకడం కష్టం. రాజిరెడ్డి కామారెడ్డికి దొరికిన వరం. ఆయన లాంటి వాళ్లు మరింత మంది రావాలి.

కామారెడ్డి - వ్యవసాయమే జీవనాధారం, మంచి మనుషుల గడ్డ

మన కామారెడ్డి పూర్తిగా వ్యవసాయం మీద బతికే జిల్లాఇక్కడి మట్టిలో పసిడి పండుతుంది. ఇక్కడి మనుషులు బంగారం. చాలా మంచివాళ్లు, అమాయకులు, ముక్కుసూటి మనుషులు. కష్టపడి పనిచేసుకుంటారు, అన్నం పెట్టి ఆదరిస్తారు.

పాత కాలంలో మన ప్రాంతంలో చెరకు విపరీతంగా పండేది. ఇందిరా షుగర్స్, గాయత్రి షుగర్స్ అనే రెండు పెద్ద ఫ్యాక్టరీలు ఉండేవి. రైతులు చెరకు వేసి హాయిగా బతికేవారు. ప్రతి ఇంట్లో నల్లబెల్లం వండేవారు. ఆ బెల్లం వాసన ఊరంతా గుమగుమలాడేది. ఆ రుచి ఇప్పటి పిల్లలకు తెలియదు. మొక్కజొన్న కూడా కళ్లకి అందినంత దూరం పండేది. పశువులకు మేతకు, మనుషులకు తిండికి కొదవ ఉండేది కాదు.


వరి, పసుపు, పత్తి, కంది మన ప్రధాన పంటలు. నిజాంసాగర్ ప్రాజెక్ట్, మంజీరా నది మన పొలాలకు ప్రాణం పోస్తున్నాయి. అందుకే మన జిల్లాను"తెలంగాణ వరి కూడు" అని గర్వంగా పిలుచుకుంటాం. వందల కొద్దీ రైస్ మిల్లులు, బీడీ కార్మికులు మన జిల్లాకు ఆయువుపట్టు.


స్వాతంత్ర్యం తర్వాత మన ఎమ్మెల్యేలు - ఎవరు ఏం చేశారు?

1952 నుండి మనకు సేవ చేసిన ఎమ్మెల్యేలు:

1952: వి వెంకట్రావు,, జి. విట్టల్ రెడ్డి 1957: టి ఎన్ సదాలక్ష్మి- మన తొలి మహిళా ఎమ్మెల్యే, దళితుల ఆడబిడ్డ। 1962: విఠల్ రెడ్డి గారి వెంకటరమరెడ్డి । 1967: ట్టల్ ఏం రెడ్డి। 1972: వై సత్యనారాయణ । 1978: బి బాలయ్య బి బాలయ్య। 1983: పార్సి గంగయ్య । 1985: ఏ కృష్ణమూర్తి । 1989: మహమ్మద్ అలీ షబ్బీర్। 1994: గంప గోవర్ధన్ । 1999: । 2004: యూసఫ్ అలీ, షబ్బీర్ అలీ । 2014, 2018: గంప గోవర్ధన్। 2023: కె.వి రమణారెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# క్విక్ కామర్స్ మేలా? కీడా?




'సరుకులు కావాలి మార్కెట్‌కి ఎప్పుడు వెళ్తారు' గోపాలం భార్య పదోసారి అడిగింది. గోపాలం మాత్రం మూడు రోజుల నుంచీ 'ఇదిగో తెస్తా, అదిగో వెళ్తా' అంటూ మాట దాటేస్తున్నాడు. ఇంట్లో ఒక్కొక్కటిగా అయిపోతున్న కందిపప్పు, చక్కెర కోసం గోపాలం కొడుకు గ్లాసు పట్టుకుని పక్కింటికీ ఎదురింటికీ తిరుగుతున్నాడు. ఇలాంటి సందర్భాలన్నీ ఇప్పుడు కథల్లో చదువుకోవాల్సిందే! ఇప్పటి పరిస్థితులు వేరు. ఇంట్లో ఏం నిండుకున్నా సరే పది నిమిషాల్లోనే వాటిని అందించే సేవలు అందుబాటులోకి వచ్చేశాయి. అవి కూడా అత్యుత్తమ నాణ్యతతో, తక్కువ ధరలో! క్విక్ కామర్స్ పేరుతో విస్తరిస్తున్న ఈ సేవలు ఓ దశాబ్ద కాలం నుంచే అందుబాటులోకి వచ్చాయి. కానీ, వాటిని ప్రజలు అంతగా ఆదరించలేదు. నిరంతరం గిరాకీ లేకపోతే కానీ గిట్టుబాటు ఉండని ఆ రంగంలో చాలా కంపెనీలు తీవ్ర నష్టాలను చవిచూశాయి. కానీ, కొవిడ్ రాకతో బండ్లు ఓడలయ్యాయి. ఇంటి నుంచి కదల్లేని పరిస్థితిలో అందరూ ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకున్నారు. నట్టింట్లో సినిమాల నుంచి వంటింటి భోజనం వరకూ ఇంటి బాధ్యతలన్నీ ఆన్‌లైన్ కంపెనీలు తీసుకున్నాయి. అది కాస్తా ఇప్పుడు అలవాటుగా మారింది. కానీ, ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. ఈ క్విక్ కామర్స్ వల్ల మన జీవనశైలి ఎలా మారబోతున్నది. వీటితో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంసరే ఆర్థిక రంగం నుంచి సామాజిక బంధాల వరకూ వీటి ప్రభావం ఎలా ఉండబోతున్నది? వీటి దెబ్బకు కిరాణా షాపులు మూతబడిపోతాయా? ఆర్డర్ చేసిన గంట లోపలే డెలివరీ. రోజువారీ అవసరాలకు కావాల్సిన సరుకులు ఏవైనా తెప్పించుకునే సౌలభ్యం. ఇంట్లోంచి తెప్పించుకున్నా ఎక్కువ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం ఇదే క్విక్ కామర్స్! దీన్ని కొనుగోలు రంగంలో మూడో తరంగా భావిస్తున్నారు. మొదటి తరంలో ఎవరికి కావాల్సిన వస్తువులు వారే తెచ్చుకునేవారు. ఇంట్లో కావాల్సిన వస్తువులన్నీ దొరికేలా ఏదన్నా సూపర్ మార్కెట్‌కి వెళ్లడం%ూ% అక్కడ నచ్చినవి, కావల్సినవి తీసుకోవడం ఇది తొలి తరం కొనుగోలు. ఇక రెండో తరంలో, ఏదన్నా కంపెనీ వినియోగదారుడి దగ్గర ఆర్డర్ తీసుకుని ఒక రెండుమూడు రోజులలో తను కోరిన సరుకులను అందించేవాళ్లు. మొదటి రెండు తరాల్లోనూ వినియోగదారులను ఆకర్షించేందుకు డిస్కౌంట్లు బాగా ఉపయోగపడ్డాయి. డీమార్ట్ దగ్గర నుంచి ఫ్లిప్‌కార్ట్ వరకూ విజయవంతం అయ్యింది ఇక్కడే. ఇక మూడో తరానికి వచ్చేసరికి వేగానిదే ప్రాధాన్యం. ఇందులో దొరికే వస్తువులు, రాయితీలు తక్కువగానే ఉంటాయి కానీ ఎంత త్వరగా వస్తుందనేదే ఎంపికను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ క్విక్ కామర్స్ సంస్థలు వచ్చిన మొదట్లో వస్తువును అందించేందుకు 90 నిమిషాలు పడితే దాన్ని రానురానూ పది నిమిషాలకు తగ్గించాల్సి వచ్చింది. ఇంతకీ వీటి ప్రభావం ఏమిటి? పనిలో తీరుతెన్నులెలా ఉన్నాయి? లాభనష్టాల సంగతేంటి? చూద్దాం రండి!

### కిరాణాలకు రణమే!

'అప్పిచ్చువాడు వైద్యుడు' అన్న పదబంధం సామెతగా బలపడిపోయింది కానీ, అప్పిచ్చువాడు, వైద్యుడు, పారే నది లేని ఊరికి వెళ్లొద్దు అని సుమతీ శతకం. ఇందులో అప్పిచ్చు షావుకారు మరెవరో కాదు.. ఆ ఊరి కిరాణ కొట్టు యజమానే! కొన్ని వందల ఏళ్లుగా ఊళ్లోని కిరాణా దుకాణాలే, ఇంటి అవసరాలను ఆదుకుంటూ వస్తున్నాయి. ఊహ తెలిసినప్పటి నుంచీ అలవాటయ్యే కిరాణా, కేవలం కొట్టు మాత్రమే కాదు. తర్వాత నెలలో బిల్లు చెల్లించే క్రెడిట్ కార్డు, అవసరంలో అప్పిచ్చి ఆదుకునే ఆప్తమిత్రుడు, ఇంటిల్లిపాదీ మంచిచెడులను పరామర్శించే శ్రేయోభిలాషి. కొవిడ్ సమయంలో పెద్దపెద్ద సూపర్ మార్కెట్లు మూతపడితే ఆదుకున్నది ఆ కిరాణాలే. కానీ, అవే ఇప్పుడు అంపశయ్య మీద ఉన్నాయి. %ూ×జూణఖీ% సంస్థ ప్రకారం గడిచిన సంవత్సరంలో రెండు లక్షల కిరాణా దుకాణాలు మూతపడ్డాయి. వీటిలో దాదాపు సగం పెద్ద నగరాలకు చెందినవే. క్విక్ కామర్స్ అందుబాటులోకి రావడమే ఈ పరిణామానికి కారణం. వినియోగదారులు కిరాణా దుకాణాలకు వెళ్లడాన్ని సగానికి సగం తగ్గించేశారని మరో నివేదిక చెబుతోంది. సాధారణంగా దీపావళికి కొట్లన్నీ కిటకిటలాడిపోతాయి. కానీ ఈసారి మాత్రం చీకట్లు రాజ్యమేలాయి. అదే సమయంలో క్విక్ కామర్స్ సేవలు గతంతో పోలిస్తే ఏకంగా 250 శాతం ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి.

### ఎదుగుదలకు సాక్ష్యాలు!

మన దేశంలో వచ్చిన తొలి క్విక్ కామర్స్ సంస్థలలో ఒకటిగా గ్రోఫర్స్‌ని గుర్తిస్తారు. ముందు ఆన్‌లైన్‌లో సరుకులను అందించిన గ్రోఫర్స్, తర్వాత క్విక్ కామర్స్‌గా మారింది. ముందు 90 నిమిషాల్లో డెలివరీ అనే ప్రయోగాన్ని మొదలుపెట్టారు. అదేమంత లాభసాటి కాకపోవడంతో క్రమంగా పది నిమిషాలకు సమయాన్ని తగ్గించారు. అయినా కూడా నష్టాలు తప్పలేదు. ఏటికేడు వస్తున్న నష్టాలు భరించలేక చాలామంది ఉద్యోగులను సైతం తొలగించారు. ఎన్నో ఒడుదొడుకుల మధ్య 'బ్లింకిట్' అంటూ పేరు మార్చి జొమాటోకి అమ్మారు. ఇప్పుడా సంస్థ వేగం పుంజుకుంది. ఫుడ్ డెలివరీ యాప్‌గా స్విగ్గీ గురించి పరిచయం అవసరం లేదు. 2020లో ఇన్‌స్టామార్ట్ పేరుతో క్విక్ కామర్స్ మొదలుపెట్టిందీ సంస్థ. కేవలం రెండు నగరాల్లో మొదలైన ఇన్‌స్టామార్ట్ సేవలు ఇప్పుడు 40కి పైగా నగరాలకు విస్తరించాయి. సరుకుల నుంచి గృహోపకరణాల వరకూ దాదాపు 20 వేల రకాల సామగ్రి అందిస్తున్నది ఇన్‌స్టామార్ట్. వస్తువులను అందించే సమయాన్ని రోజురోజుకూ మెరుగుపరుచుకుంటూ ప్రస్తుతానికి సగటు డెలివరీ సమయాన్ని 13 నిమిషాలకు తగ్గించుకుంది. కొవిడ్ సమయంలో ఇంటి దగ్గరికే సేవలను అందించాల్సిన సందర్భం బలపడింది. దీన్ని ఉపయోగించుకుని 2021లో మొదలైన జెప్టో అనూహ్యమైన వృద్ధిని సొంతం చేసుకుంటున్నది. ఈ ఆగస్టు నాటికి ఈ కంపెనీ విలువ నాలుగు వేల కోట్లకు చేరుకుంది.

### నిరుద్యోగులకు వరమా శాపమా!

పది నిమిషాల్లో వస్తువును అందించడం వినియోగదారులకు వరమే కావచ్చు. కానీ, దాన్ని అందించేవారి మీద ఎలాంటి ఒత్తిడి ఉంటుందో ఊహించుకోవచ్చు? పట్టణాల్లో రద్దీ చాలా ఎక్కువ దాన్ని తట్టుకుని పది నిమిషాల్లో డెలివరీ చేయడం అంటే ప్రతీసారీ పోరాటమే. పోనీ అందుకు అందే పారితోషికం నగరంలోని జీవనవ్యయానికి సరిపోతుందా అంటే పెట్రోలు ఖర్చులు, బండి మీద పెట్టుబడి పోను మిగిలేది అరకొరే! అందుకే క్విక్ కామర్స్ సేవలను కొంతమంది 'టెన్ మినిట్ మర్డర్'గా విమర్శిస్తారు. అటు వినియోగదారుడూ, ఇటు పెట్టుబడిదారుడూ సంతృప్తి పడుతున్న ఈ రంగంలో నష్టపోతున్నది కార్మికులే అన్నది మరికొందరి భావన. 'మన జీవితంలో చాలా వస్తువుల కోసం రెండు నుంచి ఆరు గంటల వరకూ ఎదురుచూడటంలో తప్పులేదు. వాటిని కేవలం పది నిమిషాల్లో అందించే సేవల వల్ల శ్రామికుల మీద తీవ్ర ఒత్తిడి పడుతుంది' అనే ట్వీట్ ఆమధ్య సంచలనంగా మారింది. ఆ అభిప్రాయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర సైతం బలపరిచారు. ఇలాంటి పరిస్థితులున్నాయని తెలిసినా కూడా నిరుద్యోగులకు ఇదే అవకాశం మిగులుతున్నది. చదువుకు తగిన ఉద్యోగం దొరకక, చాలారోజులు నిరుద్యోగంతో విసిగి వేసారేవారికి ఇదే ఆఖరి ఆశగా మారుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోవడం, చాలా ఉద్యోగాలను కృత్రిమ మేధ కబళించడం కూడా ఈ రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఇలా ప్రత్యేకమైన పనివేళలు, వేతనం, సౌకర్యాలు లేకుండా పనిచేసే ఇలాంటి రంగాలలో ఉద్యోగులను 'గిగ్ వర్కర్స్' అంటారు. క్విక్ కామర్స్‌లో ఉండే గిగ్ వర్కర్స్‌కి మరిన్ని సమస్యలు ఉంటాయి. డెలివరీ సమయం ఎక్కువ ఉంటే వారి రేటింగ్ తగ్గుతుంది, ఒత్తిడి పెరుగుతుంది. పైగా కాలుష్యంలో తిరుగుతూ అనారోగ్యాల మధ్య ఎదురీదుతూ కూడా సంస్థల నుంచి ఎలాంటి సహకారం లభించదు. డెలివరీ చేస్తూ ప్రమాదానికి గురైనా, సమస్యలతో సెలవలు పెట్టినా సానుభూతి లభించదు సరికదా డ్యూటీ సరిగా చేయడం లేదనే చివాట్లు తప్పకపోవచ్చు. ఇక జీతానిది మరో ముఖ్యమైన సమస్య. నలభై వేల వరకూ, యాభై వేల వరకూ సంపాదించవచ్చని ఊరిస్తూ ఉద్యోగాలిచ్చే కంపెనీల్లో అందులో సగం రావడం కూడ గగనంగా మారుతున్నది. న్యూయార్క్ టైమ్స్ లాంటి పత్రికలు సైతం భారతీయ క్విక్ కామర్స్ రంగంలోని కార్మికుల కష్టాల గురించి కథనాలు రాశాయి. కానీ, వాటికి పరిష్కారాలు మాత్రం లభించే పరిస్థితులు లేవు. గిగ్ వర్కర్స్ అసంఘటిత కార్మిక రంగంలోకి వస్తారు కాబట్టి%ూ% వారికంటూ సంఘాలు కానీ, సమాజం నుంచి మద్దతు కానీ శూన్యమే.


### లెక్కలేని లాభాలు!

మనకు ఇష్టమైన సరుకు, ఇష్టమైన బ్రాండ్‌లో దొరకాలి అంటే షాపుల వెంట తిరగాలి. కానీ, క్విక్ కామర్స్‌లో కొన్ని వేల వస్తువులను మన మొబైల్ స్క్రీన్ మీదే ఎంపిక చేసుకోవచ్చు. కొవిడ్ తర్వాత వినియోగదారుల తీరు మారింది. డెలాయిట్ ఇన్‌సైట్స్ ప్రచురించిన ఓ నివేదికలో 50 శాతం మంది వినియోగదారులు ఓ రూపాయి ఎక్కువ పెట్టయినా సరే, తమ ఇళ్ల దగ్గరకే వస్తువులు తెప్పించుకోవడాన్ని ఇష్టపడుతున్నారని తేలింది. అకస్మాత్తుగా ఏదన్నా తినాలనిపిస్తుంది, లేదా ఇంటికి వచ్చిన స్నేహితుడికి బహుమతి ఇవ్వాలనిపిస్తుంది%ూ% ఒకప్పుడు ఇలాంటి వాంఛలన్నీ ఆదిలోనే అణిగిపోయేవి. క్విక్ కామర్స్ వీటిని నిజం చేస్తున్నది. రోజంతా ఉరుకుల పరుగుల మధ్య ఇప్పుడు సమయం బంగారం అయిపోయింది. ఒక్క పది నిమిషాలు దొరికితే కుటుంబ సభ్యులతోనో, సినిమా చూస్తూనో గడపాలి అనిపిస్తున్నది. వెచ్చాల కోసం సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా పోయింది. చాలా క్విక్ కామర్స్ సేవలు తెల్లవారి నుంచి మొదలై అర్ధరాత్రి వరకూ సాగుతాయి. బయటికి వెళ్లినా దొరకని వస్తువులు కూడా ఇవి అందిస్తున్నాయి. శ్రామిక దోపిడీ గురించి ఎన్ని ఆరోపణలు ఉన్నా కాస్తోకూస్తో ఉపాధిని అందిస్తున్నాయనే వాస్తవాన్ని ఒప్పుకోవాల్సిందే. నీతి ఆయోగ్ ప్రకారం ఇలాంటి రంగాల మీద ఆధారపడుతున్న శ్రామికుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. 2020-21లో ఆ సంఖ్య 77 లక్షలు ఉంటే, 2029-30 నాటికి రెండు కోట్లు దాటేయబోతున్నదని అంచనా! మనం ఏం ఆర్డర్ చేశాం, వాటిని ఎంత సేపటిలో తీసుకువస్తున్నారు, ఎంతవరకూ వచ్చాయి%ూ% ఇలా అనుక్షణం ట్రాకింగ్ చేసే సౌలభ్యం ఉంటుంది.

### సమస్యలకీ తొందరే!

క్విక్ కామర్స్ సేవల వల్ల కేవలం కిరాణా కొట్లు మాత్రమే కాదు%ూ% టోకు వ్యాపారస్తుల నుంచి సూపర్ మార్కెట్ల వరకూ అన్నిటికీ నష్టమే! వాటి వ్యాపారంలో గణనీయమైన నష్టాలు నమోదవుతున్నాయి. డీమార్ట్ లాంటి సంస్థలు కూడా నష్టాల బాట పట్టడం వెనుక ఈ సేవల ప్రభావమే కారణం. ఈ సంస్థలు నిలదొక్కుకోవాలంటే చాలా ఖర్చవుతుంది. పైగా పోటీ కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ నష్టాలను భరించేందుకు ఒక్కసారిగా కార్మికులను తొలగించడం, ప్రీమియం సేవల పేరుతో వినియోగదారుల మీద అదనపు భారం మోపడం, జీతభత్యాలలో కోత లాంటి పద్ధతులను పాటిస్తూ ఉంటాయి. ఒకోసారి అవి కూడా వికటించి దివాళా తీస్తాయి. లాంటి ఎన్నో సంస్థల వైఫల్యాలే ఇందుకు ఉదాహరణ. ఓ అంచనా ప్రకారం వచ్చే మూడేళ్లలో మన దేశంలో క్విక్ కామర్స్ సేవలను వినియోగించుకునేవారి సంఖ్య అయిదు కోట్లను దాటేస్తుంది. వీళ్లందరికీ వస్తువులను అందించడం అంటే కొన్ని కోట్లసార్లు డెలివరీ చేయడమే. దాని వల్ల కాలుష్యం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ కావచ్చు. గిగ్ వర్కర్స్ విషయానికి వస్తే సమయం సందర్భం లేకుండా ప్రతీ నిమిషం సేవకు అందుబాటులో ఉండాలి. పండుగలకు సెలవులు కాదు కదా మరింతగా సేవ చేయాలి. ఇది యజమానులకు లాభసాటే కావచ్చు! కానీ, ఆ సంస్థలోని ప్రతి అంచెలో పనిచేసేవారికి మాత్రం కష్టమే! ఇప్పటికే నేటి తరంలో ఓపిక పట్టే గుణం తగ్గిపోతున్నదనీ, దాని వల్ల అసహనం పెరిగిపోతున్నదనీ మనస్తత్వ పరిశోధనలు నిరూపిస్తున్నాయి. పెరుగుతున్న నెట్ స్పీడ్ నుంచి క్విక్ కామర్స్ వరకూ ఈ మనస్తత్వాన్ని పెంచి పోషించేవే! ఓ వస్తువు కొనాలి అనుకున్న వెంటనే అది అందుబాటులో లేకపోతే క్రమంగా దాని పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఖర్చు ఆగుతుంది. అలా కాకుండా కోరుకున్న వెంటనే కొనుక్కోగలిగితే జేబుకు చిల్లు ఖాయం. ఆన్‌లైన్ షాపింగ్ మొదలైనప్పటి నుంచీ ఇది అనుభవంలో ఉన్నదే! క్విక్ కామర్స్ వల్ల ఆ నష్టం మరింతగా పెరుగుతుంది.

లాభమో, నష్టమో క్విక్ కామర్స్ సేవలు లేని జీవితాలను ఇక మీదట ఊహించలేం. కానీ, దాని పరిణామం మన జీవనశైలి మీద, సమాజం మీద ఎలా ఉంటుందన్నది మన చేతిలోనే ఉంది. అవసరానికి మాత్రమే వాటిని వాడుకోగలిగితే మన జేబు మాత్రమే కాదు, మన మీద ఆధారపడిన చిన్న దుకాణాలను కూడా కాపాడుకోగలుగుతాం. అందులో మనం ఎంతవరకు విజయం సాధించగలం అన్నది కాలమే చెబుతుంది.




### ఆసక్తికరమైన గణాంకాలు...

1 క్రిసియం అనే సంస్థ నివేదిక ప్రకారం గత రెండేళ్లలోనే క్విక్ కామర్స్ అమ్మకాలలో 280 శాతం వృద్ధి కనిపించింది. 2029 నాటికి క్విక్ కామర్స్ వ్యాపారం ఏకంగా రూ.80 వేల కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా.

2 స్టాటిస్టికా అనే గణాంక సంస్థ క్విక్ కామర్స్ సంస్థలు ఏటా 50 శాతం వృద్ధిని నమోదు చేస్తాయని చెబుతున్నది. ప్రస్తుతం దేశ జనాభాలో 1 శాతం కూడా ఈ సేవలను వినియోగించడం లేదనీ, రాబోయే కాలంలో 3.5 శాతం భారతీయులు వీటిని ఉపయోగించుకుంటారని లెక్కకట్టింది.

3 అనే సంస్థ సేకరించిన అభిప్రాయాలలో 80 శాతం మంది వినియోగదారులు తాము కొనుగోలులో సౌలభ్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఆ ఆశ ఫలితమే క్విక్ కామర్స్ పెరుగుదల.

4సాధారణంగా ఇలాంటి ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడం పట్ల పెద్దలు అయిష్టత చూపిస్తారు. కానీ, ఆశ్చర్యం ఏమిటంటే క్విక్ కామర్స్‌ను వినియోగిస్తున్నవారిలో 19 శాతం మంది 60 ఏళ్లకు పైబడినవారేనట.

### డార్క్ స్టోర్స్!

ఒక ఉత్పత్తిని ఆర్డర్ చేసిన తర్వాత అంత త్వరగా దాన్ని ఎలా అందించగలుగుతున్నారు? అన్న ప్రశ్న సహజం. ఇందుకు జవాబు- డార్క్ స్టోర్స్! చిన్నపాటి రూం నుంచి సూపర్ మార్కెట్ అంత వైశాల్యం వరకూ%ూ% క్విక్ కామర్స్ అందించే సంస్థలు ఎక్కడికక్కడ సరుకును సిద్ధంగా ఉంచుకుంటాయి. షాపులను తలపించే ఈ డార్క్ స్టోర్స్‌లో వినియోగదారులకు ప్రవేశం ఉండదు. ఆన్‌లైన్‌లో సరుకుల్ని అందించడమే వీటి లక్ష్యం. మనం ఓ వస్తువును ఆర్డర్ చేయగానే ఆ సమాచారం మన సమీపంలోని డార్క్ స్టోర్‌కి చేరుతుంది. ఆ వస్తువును ఎంపిక చేయడం నుంచి ప్యాక్ చేయడం వరకూ అన్నీ సెకన్ల వ్యవధిలోనే జరిగిపోతాయి. ఆ స్టోర్ బయట వేచి ఉండే డెలివరీ బాయ్, దాన్ని తీసుకుని బయల్దేరతాడు. జెప్టో వ్యవస్థాపకుడు ఆదిత్ మాటల్లో చెప్పాలంటే 'మా సరుకుల్ని అందించేందుకు సగటు దూరం కేవలం 1.8 కిలోమీటర్లు మాత్రమే. కాబట్టి పదినిమిషాల్లో గమ్యాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదు. ఈ డార్క్ స్టోర్స్ వల్ల వాటిని అద్దెకు ఇచ్చే ఇళ్ల యజమానులకు కూడా లాభమే' అంటారాయన!

### అన్ని సంస్థలదీ అదేబాట!

వినియోగదారులకు నేరుగా ఇంటికే సరుకులు అందించేందుకు ఇప్పుడు అన్ని సంస్థలూ సన్నద్ధంగా ఉండాల్సిన పరిస్థితి. మోర్, డీమార్ట్ లాంటి సూపర్ మార్కెట్లు సైతం ఇప్పుడు హోం డెలివరీ సేవలకు ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాయి. బిగ్ బాస్కెట్, బ్లింకిట్, జెప్టో, ఇన్ స్టా మార్ట్ లాంటి కంపెనీల సంగతి తెలిసిందే. కానీ అసలు ఆట ఇప్పుడే మొదలుకానుంది. జియో మార్ట్ తన క్విక్ డెలివరీ సేవలను విస్తరిస్తున్నది. ఫ్లిప్ కార్ట్ కూడా ఈ రంగంలో వస్తున్నది. ఇక ఆన్‌లైన్ షాపింగ్‌లో విప్లవం తెచ్చిన అమెజాన్ 'తేజ్' పేరుతో వచ్చే ఏడాది త్వరతి సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటన్నిటి ఫలితం వినియోగదారుల మీదా, స్థానిక దుకాణాల మీదా, కార్మికుల మీదా ఎలా ఉండబోతుందన్నది ఆందోళన కలిగించే విషయం.

### అంత తేలిక కాదు...

తలపండిన సంస్థలు కూడా క్విక్ కామర్స్‌లో అడుగుపెట్టడానికి తటపటాయిస్తున్నాయి. దానికి కారణాలు లేకపోలేదు.

1 సత్వరమే వస్తువులను అందించడానికి తగినన్ని గోదాములను ఏర్పాటు చేసుకోవాలి.

2 వినియోగదారులు, డెలివరీ బాయ్స్ ఇద్దరూ తృప్తిపడేలా చేస్తూనే లాభాలను ఆర్జించగలగాలి.

3 ఏ ప్రాంతంలో ఎలాంటి సరుకులకు ఎక్కువ గిరాకీ ఉందో గమనించుకోవాలి.

4 ప్రారంభంగా వచ్చే నష్టాలను ఎలా తట్టుకోవాలి. పెట్టుబడులను ఎలా సేకరించాలి లాంటి విషయాల మీద ముందే ప్రణాళికలు ఉండాలి.

5 ఏ సరుకు ఎక్కడ ఉంది, ఎంత ఉంది, దానికెంత గిరాకీ ఉంది%ూ% లాంటి సవాలక్ష విషయాలను తక్కున అందించేలా సమర్థవంతమైన సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉండాలి.

# బిలియనీర్స్ ఏ భారత్



**185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం**

**2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద**

శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

### చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

### ఆర్థిక అసమానతలతో ఎఫ్ఎంసీజీకి దెబ్బ

పట్టణాల్లో ఆర్థిక అసమానతల మధ్య అంతరం అంతకంతకు పెరుగుతున్నది. ఒకవైపు మధ్యతరగతి కుటుంబాలు తగ్గిపోతుండగా, మరోవైపు సంపన్న వర్గాలు అంతకంతకు పెరుగుతున్నారని నివేదిక వెల్లడించింది. 2019తో పోలిస్తే 2024లో సంపన్న వర్గాలు 86 శాతం మంది పెరగగా, ఇదే సమయంలో దిగువ, దిగువ మధ్యతరగతి కుటుంబాలు 25 శాతం తగ్గుముఖం పట్టారు. ఈ ప్రభావంతో ఎఫ్ఎంసీజీ రంగంపై తీవ్ర స్థాయిలోప్రభావం చూపుతున్నదని కాంతార ఇండియా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. లగ్జరీ, మధ్యతరగతి కుటుంబాల మధ్య పెరుగుతున్న అంతరంతో ఎఫ్ఎంసీజీ అమ్మకాలు భారీగా పడిపోయాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి ఆదాయం తగ్గుముఖం పడుతుండటంతో వినియోగదారులు విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీంతో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సేల్స్ గణనీయంగా పడిపోయాయని ఇన్‌సైట్స్, దక్షిణాసియా ఎండీ సౌమ్య మోహంతీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లోనే అమ్మకాలు గణనీయంగా తగ్గాయని దేశీయ ఎఫ్ఎంసీజీ దిగ్గజాలైన హెచ్‌యూఎల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. పట్టణాల్లో సంపన్న వర్గాలు పెరిగినప్పటికీ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, అదే గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గుముఖం పట్టినప్పటికీ గత త్రైమాసికంలో ఇక్కడ అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు.

# సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!



రాష్ట్రానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్..అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

అఖండ భూమి



# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

## మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

## భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

## రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%ొ% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్కు నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

## లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%ొ% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.


## జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

## చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.


# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

### ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్టులు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

**ఇలా తీసుకోవాలి..**

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

**శిరోజాలు, ముఖానికి..**

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559